ప్రథమ

# అమలాపురం తాలూకా ఆదిమాంధ్ర

# మహాజనసభ.

ది **14-2-26**

గోదావరిజిల్లా.

కుసుమ వీరాస్వామి.

అధ్యక్షులు

రాజమహేంద్రవరము

శ్రీ కృష్ణాముద్రాక్షరశాలయందు ముద్రితము.

1926.

# తూర్పు గోదావరిజిల్లా ప్రథమ ఆదిమాంధ్ర సభా తీర్మానములు.

తూర్పు గోదావరిజిల్లా ఎడ్యుకేషన్ కౌన్సిల్ మెంబరున్నూ, గోదావరిజిల్లా ఆదిమాంధ్ర మహాజనసంఘము ప్రెసిడెంటును, రాజమండ్రి వాస్తవ్యులును నైన మహారాజశ్రీ. కుసుమ వీరాస్వామిగారి అధ్యక్షతక్రింద తాడికోనలో, 1926 సం॥ ఫిబ్రువరినెల 14 తేదీ ఆదివారమున జరిగిన తూర్పు గోదావరిజిల్లా ప్రథమ ఆదిమాంధ్ర మహాజనసభలో యేకగ్రీవముగా సభ్యులందరిచేతను తీర్మానించబడిన తీర్మానములు.

1. కీర్తిశేషులైన అలెగ్జాండ్రారాణి వారిమరణమునుగూర్చి యీసభవారు తమ విచారమును తెలుపుచు భగవంతుడు వారి బంధుమిత్రాదులకు, చనిపోయినవారి ఆత్మకు శాంతి నిచ్చుగాక యని యీసభవారు తీర్మానించుచున్నారు.

2. శ్రీ ఐదవజార్జిచక్రవర్తి గారియెడలను, వారికుటుంబము యెడలను, ఆదిమాంధ్రులకు గల దృఢమైన రాజభక్తిని, విశ్వాసమును తెలుపుచు వారికి భగవంతుడు సదా ఆయురారోగ్యైశ్వర్యములను ప్రసాదించునట్లు యీసభవారు ప్రార్థించుచున్నారు.

3. మ॥ రా॥ శ్రీ రావుబహద్దూర్ M. C. రాజా అవర్గళ్ M. L. C. F. M. U. J. P. గారిని రాయల్ అగ్రికల్చరల్ కమీషనరుగాను, అసెంబ్లీ మెంబరుగాను నియమించమని యీసభవారు శ్రీ దొరతనమువారిని కోరి ప్రార్థించుచున్నారు.

4. మ॥ రా॥ శ్రీ ఆర్. వీరియన్ అవరగళ్ యమ్. యెల్. సి. గారు శాసన సభలోని నిమ్నజాతులకుచేయు సేవకై వారికెంత

రో కృతజ్ఞతావందనము లర్పించుచు యింకొక టర్మువారినే యమ్
యెల్. సి. గా నియమించుచు తగిన ప్రోత్సాహము వారికి గవర్న
మెంటువారు చేయించగలందులకు యీసభవారు ప్రభుత్వమువారిని
కోరుచున్నారు.

5. నిమ్న జాతులు ఎవరును యిప్పటివరకును ఎక్సిక్యూటివ్
మెంబరుగా గాని మంత్రిపదవిగా గాని లేక యీజాతికి యేవిధమైన
ప్రోత్సాహము లేనందున ముందు రాబోయే కాళీలలో ఆయాస్థాన
ములలో, ఆదిమాంధ్రులను గాని, ఆదిద్రావిడులనుగాని నియమించి
తగిన ప్రోత్సాహము నొసంగ గలందులకు యీసభవారు శ్రీగవర్నరు
గారిని కోరి ప్రార్థిస్తూయున్నారు.

6. మ॥ రా॥ శ్రీ, ఆర్, వీరియన్, అవర్‌గళ్ వారిని మన
జాతుల తరపున లేబరు అసిస్టాంటు కమీషనరుగా నియమించమని
దొరతనమువారిని యీసభవారుకోరి ప్రార్థించుచున్నారు.

7. తెలుగు జిల్లాలలో ఆదిమాంధ్రులతరపున పనిచేయువా
రందరిలోను ఆంగ్లవిద్యా పరిపూర్ణులును సంఘసేవలలో ఎవరును సాటి
లేనివారుయగు, మ॥ రా॥ శ్రీ॥ కె. వి. స్వామిగారిని పాలకులు తగిన
ప్రోత్సాహ మొసంగుచు శాసనసభ్యునిగా నియమించమని శ్రీ చెన్న
రాజధాని గవర్నరుగారిని ఈసభవారు ప్రార్థిస్తూయున్నారు.

8. మ॥ రా॥ శ్రీ॥ శివశ్రేష్టి. యమ్. వై. భాగ్యరెడ్డివర్మగారు
మన స్వజాతినిగురించి, అపారమైన సంఘసేవ చేయుచున్నందున యీ
సభవారు కృతజ్ఞత తెలుపుచు వారికి దేవుడు ఆయురారోగ్యఐశ్వర్య
ములు ప్రసాదించునట్లు యీసభవారు కోరి ప్రార్థించుచున్నారు.

9. కమ్యూనిటియల్, రిప్రజంటేషన్. జి. ఒ. తప్పక యుండ
వలెననియు. అది వెంటనే ఆచరణలో ప్రభుత్వమువారు పెట్టినగాని

నిమ్నజాతులు ఎన్నడు అభివృద్ధినొందవని యీసభవారు విశ్వసించుచున్నారు.

10. ప్రత్యేక ప్రాతినిధ్యము క్రైస్తవులకు యుండగా క్రైస్తవ మతమును వీడిన, ఆదిమాంధ్రులనుగాని, క్రైస్తవులనుగాని ఆదిమాంధ్రులతరుపున, ప్రతినిధులుగా, తాలూకా బోర్డులలోను. జిల్లాబోర్డులలోను, మ్యునిసిపాలిటీలలోను, శాసనసభలోను నామినేషన్ చేయక అచ్చ ఆదిమాంధ్రులనే నామినేషన్ చేయ యీసభవారు కోరుచున్నారు.

11. తెలుగుజిల్లాల ఆదిమాంధ్రుల తరపున. మ॥ రా॥ శ్రీ॥ కె. వి. స్వామిగారు జిల్లా ఎడ్యూకేషన్ కౌన్సిల్‌లో మెంబరుగా యుండి జిల్లా ఆదిమాంధ్ర మహాజన సంఘమునకు ప్రసిడెంటుగా యుండి యెంతయో సంఘసేవ చేయుచున్నారు గనుక వారికి కృతజ్ఞత చూపుచు వారిని తెలుగుజిల్లాలతరుపున లేబరు అసిస్టాంటు కమీషనరుగా నియమించుమని శ్రీగవర్నమెంటువార్ని కోరుచున్నారు.

12. తెలుగుజిల్లాల ఆదిమాంధ్రుల తరపున మద్రాసు యూనివరిసిటిలో యిప్పటివరకును సినెట్ మెంబరుగా ఆదిమాంధ్రు లెవరిని నియమించనందున యీసభవారు ప్రభుత్వమువారికి తమ విచారమును తెలుపుచు వెంటనే విద్యాపరిపూర్ణులైనట్టియు సంఘసేవ చేయుచున్నట్టి ఆదిమాంధ్రులనే నియమించుట అత్యావసరమని శ్రీ గవర్నరుగారిని కోరి యీసభవారు ప్రార్థించుచున్నారు.

13. ఆదిమాంధ్రులలో చాలకాలమునుండి, పోలీసు, సాల్టు, ఆబ్కారి, తదితర గవర్నమెంటు ఉద్యోగములలో పనిచేయుచున్న వారికి యేవిధమైన ప్రోత్సాహము నొసంగనందులకు యీసభవారు చింతిల్లుచు యికముందైనను, ఉద్యోగ ప్రమోషను విషయములో

తగిన ప్రోత్సాహము నిచ్చుచు, పోలీసుడిపార్టుమెంటులోను, సాల్టు అబ్కారీ డిపార్టుమెంటులోను రిక్రూటుచేయుటలో సాధ్యమైనంతవరకు ఆదిమాంధ్రులనే రిక్రూటుచేయుమని జిల్లాపోలీసు సూపరింటెండెంటులను, సాల్టు, అబ్కారి డిపార్టుమెంటువారిని యీసభవారు కోరి ప్రార్థిస్తూయున్నారు.

14. గయాళుభూములను సేద్యమునకు పనికివచ్చు పెద్దపుంతలను, వాడుకలోలేని చెరువులను, పూడిపోయిన కోరులున్ను దరఖాస్తుపెట్టుకున్న ఆదిమాంధ్రులకే ప్రభుత్వమువారున్ను, జిల్లాకలెక్టరువారున్ను ఆదిమాంధ్రులకు గవర్నమెంటువారు చేసే సహాయములలో ముఖ్యసహాయముగానెంచి సదరు భూము లుచితముగా పట్టాలతో సహితము యిప్పించగలందులకు యీసభవారు కోరుచున్నారు.

15. మాఆదిమాంధ్రులకు పాటపెట్టి గవర్నమెంటువారు యిచ్చిన లంకభూములవలన యేమియు లాభకరములేనందున సదరు లంకలను పాటబెట్టక హెచ్చుపన్నులు తగ్గించుచు తక్కువపన్నులకు ప్రతిలంకయూ ఇప్పించమని దొరతనమువారిని యీసభవారు కోరుచున్నారు.

16. రాజమండ్రిలో 31—1—1926. తేదీని వుట్టా పేరయ్యగారి అధ్యక్షతక్రింద జరిగిన ఆదిమాంధ్రసహకారసంఘసమావేశమున ఏకగ్రీవముగా అంగీకరింపబడిన తీర్మానములను యీసభలో చదివినపిమ్మట సదరు తీర్మానములన్నియు యీసభవారంగీకరించుచు శ్రీదొరతనమువారు అమలులో పెట్టుదురని యీసభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

“ (1) ఆంగ్లప్రభుత్వ మీభారతదేశ పాలనమును పూనిననాటనుండియు అణగద్రొక్కబడి, అధోగతియందుపడియున్న మానిమ్న

తగిన ప్రోత్సాహము నిచ్చుచు, పోలీసుడిపార్టుమెంటులోను, సాల్టు అబ్కారీ డిపార్టుమెంటులోను రిక్రూటుచేయుటలో సాధ్యమైనంతవరకు ఆదిమాంధ్రులనే రిక్రూటుచేయుమని జిల్లాపోలీసు సూపరింటెండెంటులను, సాల్టు, అబ్కారి డిపార్టుమెంటువారిని యీసభవారు కోరి ప్రార్థిస్తూయున్నారు.

14. గయాళుభూములను సేద్యమునకు పనికివచ్చు పెద్దపుంతలను, వాడుకలోలేని చెరువులను, పూడిపోయిన కోరులున్నూ దరఖాస్తుపెట్టుకున్న ఆదిమాంధ్రులకే ప్రభుత్వమువారున్నూ, జిల్లాకలెక్టరువారున్ను అదిమాంధ్రులకు గవర్నమెంటువారు చేసే సాహాయములలో ముఖ్యసహాయముగానెంచి సదరు భూము లుచితముగా పట్టాలతో సహితము యిప్పించగలందులకు యీసభవారు కోరుచున్నారు.

15. మాఆదిమాంధ్రులకు పాటపెట్టి గవర్నమెంటువారు యిచ్చిన లంకభూములవలన యేమియు లాభకరములేనందున సదరు లంకలను పాటబెట్టక హెచ్చుపన్నులు తగ్గించుచు తక్కువపన్నులకు ప్రతిలంకయూ ఇప్పించమని దొరతనమువారిని యీసభవారు కోరుచున్నారు.

16. రాజమండ్రిలో 31—1—1926. తేదీచి పుట్టా పేరయ్యగారి అద్యక్షతక్రింద జరిగిన ఆదిమాంధ్రసహకారసంఘసమావేశమున ఏకగ్రీవముగా అంగీకరింపబడిన తీర్మానములను యీసభలో చదివినపిమ్మట సదరు తీర్మానములన్నియు యీసభవారంగీకరించుచు శ్రీదొరతనమువారు అమలులో పెట్టుదురని యీసభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

" (1) ఆంగ్లప్రభుత్వ మీభరతదేశ పాలనమును పూనిననాటనుండియు అణగద్రొక్కబడి, అధోగతియందుపడియున్న మానిమ్న

జలస్థితి మారుచున్నదనియు, అస్పృశ్యతానివారణార్థము పడుశ్రమకును, మాకు ఆర్థికస్థితి కాది విషయముల తోడ్పడుటయేగాక మాకు లంకభూములు, నివేశనస్థలములు గయ్యాళిభూములు పంటభూములు నొసంగుచున్నందులకును, శ్రీగవర్నమెంటువారికి మాకృతజ్ఞతాభివందనముల నాచరించుట కీసభవారు తీర్మానించుచున్నారు.

(2) రాజమండ్రిలోని కంబాలచెరువుపేట, కొత్తపేట కోర్లమ్మగుడివీధివారలకు ఊల్లంకవారీసొసైటీనుండి వేరుపడగానే క్రొత్తగా చేరువారిని చేర్చుకొనుటకును తత్పూర్వము డి. యల్. ఒ. గారికి మన కోరికనెరిగించుచు వేలమువేయుచున్న తదితర లంకలనుగూడ మన కొసంగునటుల వేడుటకును యీసభవారు నిర్ణయించుచున్నారు.

(3) అద్వితీయమైన సహకారమంత్రము పఠించుచు జాతీయు తెల్లరు పాలకుల అండనుజేరిమనుటకు తలంచుచుండ, కొంద రవివేకము నవలంభించి అసహాయవాదులుగా మెలంగుచుండిరి.

అట్టివారిలో తూర్పుగోదావరిజిల్లాలో దిడ్ల పుల్లయ్య కుసుమ ధర్మన్నగారలును పశ్చిమగోదావరిజిల్లాలో నరాలశెట్టి దేవేంద్రుడు గారలును ముఖ్యులు. అట్టివారిని తాలూకా డిస్ట్రిక్టుబోర్డు మెంబర్లు గాను, యమ్, ఎల్, సి. గాను గవర్నమెంటువారు నమ్మి నామినేటిచేసి నందుల కీసభవారు చింతిల్లుచు ఇకముందైనను తగుశ్రద్ధనువుచ్చు కొందురని విశ్వసించుచున్నారు.

(4) ఆంగ్లవిద్యావిహీనులును అసహాయవాదులును అగు నరాలశెట్టి దేవేంద్రుడుగారికన్న ఆంగ్లవిద్యాపరిపూర్ణులును, రామ మోహన్ హైస్కూలునకు హెడ్‌మాష్టరు పదవినిచేసి ప్రస్తుతము జిల్లావిద్యాశాఖ మెంబరుగానున్న కుసుమ వీరాస్వామిగారిని పాల

జులస్థితి మారుచున్నదనియు, అస్పృశ్యతానివారణార్థము పడుశ్రమ కును, మాకు ఆర్థికభౌతికాది విషయముల తోడ్పడుటయేగాక మాకు లంకభూములు, నివేశనస్థలములు గయ్యాళిభూములు పంటభూములు నొసంగుచున్నందులకును, శ్రీగవర్నమెంటువారికి మాకృతజ్ఞతాభి వందనముల నాచరించుటకీసభవారు తీర్మానించుచున్నారు.

(2) రాజమండ్రిలోని కంబాలచెరువుపేట, కొత్తపేట కోర్లమ్మ గుడివీధివారలకు ఊల్లంకవారీసొసైటీనుండి వేరుపడగానే క్రొత్తగా చేరువారిని చేర్చుకొనుటకును తత్పూర్వము డి. యల్. ఒ. గారికి మన కోరికనెరిగించుచు వేలమువేయుచున్న తదితర లంకలనుగూడ మన కొసంగునటుల వేడుటకును యీసభవారు నిర్ణయించుచున్నారు.

(3) అద్వితీయమైన సహకారమంత్రము పఠించుచు జాతీయు తెల్లరు పాలకుల అండనుజేరియనుటకు తలంచుచుండ, కొంద రవివేకము నవలంభించి అసహాయవాదులుగా మెలంగుచుండిరి.

అట్టివారిలో తూర్పుగోదావరిజిల్లాలో దిడ్ల పుల్లయ్య కుసుమ ధర్మన్నగారలును పశ్చిమగోదావరిజిల్లాలో నరాలశెట్టి దేవేంద్రుడు గారలును ముఖ్యులు. అట్టివారిని తాలూకా డిస్ట్రిక్టుబోర్డు మెంబర్లుగాను, యమ్, ఎల్, సి. గాను గవర్నమెటువారు నమ్మి నామినేటిచేసినందుల కీసభవారు చింతిల్లుచు ఇకముందైనను తగుశ్రద్ధనువుచ్చుకొందురని విశ్వసించుచున్నారు.

(4) ఆంగ్లవిద్యావిహీనులును అసహాయవాదులును అగు నరాలశెట్టి దేవేంద్రుడుగారికన్న ఆంగ్లవిద్యాపరిపూర్ణులును, రామమోహన్ హాయిస్కూలునకు హెడ్మాష్టరు పదవినిచేసి ప్రస్తుతము జిల్లావిద్యాశాఖ మెంబరుగానున్న కుసుమ వీరాస్వామిగారిని పాల

కులు హెచ్చరించి తగు ప్రోత్సాహమును కలుగజేతురని యీసభవారు విశ్వసించుచున్నారు.

(5) పూర్వము దోసకాయలపల్లిలోనుండిన మన జాతీయులకు కమ్మవారలు బహుకష్టపెట్టగా వారలు ఆపల్లెనువీడి ప్రస్తుతము దివాన్ చెరువుడగ్గరనున్న రిజర్వులడవికి వలసిపోయి కాపురముండిరి. వారలకు గవర్నమెంటువారు సామీప్యముననున్న గయ్యాళిభూములను యిచ్చి వారలకు బ్రతుకుతెరువులను చూపుదురని యీసభవారు నమ్మి వేడుచున్నారు.

(6) కునుమ ధర్మన్న, దిడ్ల పుల్లయ్యగార్లు అసహాయవాదులై యావన్మందికులజుల ఉద్దేశములకును అభిప్రాయములకును వ్యతిరిక్తముగా సంచరించుచూ కులమునకు అపకీర్తిని అపాయమును తెచ్చుచున్నందులకు వారలను మహనాటికులపద్ధతి ప్రకారము పంచాయితిలో తీర్మానించి జరిమానా విధించుటకు ఈసభవా రేకగ్రీవముగా సంగీకరించుచున్నారు."

17. ఆదిమాంధ్రులు విద్యావిహీనులుగా నున్నందులకు ప్రతి తాలూకాలోను ఆదిఆంధ్రహయ్యరు ఎలిమెంటరీస్కూళ్లను నియమించుచు ప్రస్తుతము అల్లవరము లేబరుడెస్కూలు హయ్యరు ఎలిమెంటరీస్కూలుగా చేసి అందు ప్రధానోపాధ్యాయుని, ఆస్తానమునకు తగిన ఆదిమాంధ్రునే వేయించగలందులకు యీసభవారు కోరుచున్నారు.

18. శ్రీ దొరతనమువారిచే నిమ్నజాతికొరకు నియమించబడిన లేబరు డిపార్టుమెంటువారిపద్ధతులు ఎంతమాత్రము ఈజిల్లాలో ఉత్సాహకరముగా లేనందున యికముందైనను ఆదిమాంధ్రులకు

కులు హెచ్చరించి తగు ప్రోత్సాహమును కలుగజేతురని యీసభవారు విశ్వసించుచున్నారు.

(5) పూర్వము దోసకాయలపల్లిలోనుండిన మన జాతీయులకు కమ్మవారలు బహుళకష్టపెట్టగా వారలు ఆపల్లెవీడి ప్రస్తుతము దివాన్ చెరువుదగ్గరనున్న రిజర్వులడవికి వలసిపోయి కాపురముండిరి. వారలకు గవర్నమెంటువారు సామీప్యముననున్న గయ్యాళిభూములను యిచ్చి వారలకు బ్రతుకుదెరువులను చూపుదురని యీసభవారు నమ్మి వేడుచున్నారు.

(6) కుసుమ ధర్మన్న, దిడ్ల పుల్లయ్యగార్లు అసహాయవాదులై యావన్మందికులజుల ఉద్దేశములకును అభిప్రాయములకును వ్యతిరిక్తముగా సంచరించుచూ కులమునకు అపకీర్తిని అపాయమును తెచ్చుచున్నందులకు వారలను మహానాటికులపద్ధతి ప్రకారము పంచాయితిలో తీర్మానించి జరిమానా విధించుటకు ఈసభవా రేకగ్రీవముగా నంగీకరించుచున్నారు."

17. ఆదిమాంధ్రులు విద్యావిహీనులుగా నున్నందులకు ప్రతితాలూకాలోను ఆదిఆంధ్రహయ్యరు ఎలిమెంటరీస్కూళ్లను నియమించుచు ప్రస్తుతము అల్లవరము లేబరుడెస్కూలు హయ్యరు ఎలిమెంటరీస్కూలుగాచేసి అందు ప్రధానోపాధ్యాయుని, ఆస్థానమునకు తగిన ఆదిమాంధ్రునే వేయించగలందులకు యీసభవారు కోరుచున్నారు.

18. శ్రీ దొరతనమువారిచే నిమ్నజాతికొరకు నియమించబడిన లేబరు డిపార్టుమెంటువారిపద్ధతులు ఎంతమాత్రము ఈజిల్లాలో ఉత్సాహకరముగా లేనందున యికముందైనను ఆదిమాంధ్రులకు

తగిన ప్రోత్సాహము లేబరుడిపార్టుమెంటువారు జూప యీసభవారు కోరుచున్నారు.

19. రాజమండ్రితాలూకా ఎప్పుడు స్థాపించినారో అప్పటి నుండి అమలాపురంతాలూకానుండి ఒక్క పంచముడైనను మెంబరుగాతీసుకోనబడలేదు. మాతాలూకాయందు భూస్వాములును విద్యావంతులును, దనికులుఉండ ఇటీవల రాజమండ్రి నివాసులున్ను, ఆంగ్లవిద్యాహీనులులు, భూస్వాములు కానట్టియు, అసహాయువాదిగాయున్నట్టియును రాజమండ్రి మ్యూనిసిపాల్ యెలిమెంటరీస్కూలులో అశిస్టాంటు టీచరుగాయున్న దిడ్ల వుల్లయ్యను మాస్వజాతీయులు కోరకుండగనే నామనేషన్ చేసినందులకు యెంతయో విచారము తెల్పుచు యికముందు కాళీలుఅయినప్పుడు అమలాపురంతాలూకావారిని ఆపదవికి నియమించెదరని యీసభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

20. అస్పృశ్యత (అంటరానితనము) నివారణచేయుటకు పాటుబడుచున్న దేశనాయకులకందరకు యీసభవారు వందనములర్పించుచు తమ తమ కృతజ్ఞతను తెలుపుచు వారిసేవ నిరభ్యంతరముగా జరుగునట్లు భగవంతు డాశీర్వదించుగాకయని ఈసభవారు తీర్మానించుచున్నారు.

21. బోర్డులో, లేబరులో ఆదిమాంధ్రస్కూళ్లలో ఉపాధ్యాయులకాళీలు వచ్చినప్పుడు ఆదిమాంధ్రులకే యిప్పించి ప్రోత్సాహము కలుగజేయవలెననియు, తదితర జాతులవారిని ఉపాధ్యాయులుగ నియమించకూడదని యీసభవారు తీర్మానించుచున్నారు.

22. ఆదిమాంధ్ర స్కూళ్లలో 25 మంది బాలబాలికలు

కలిగియుండి, పాఠశాలలను ప్రభుత్వ విద్యాశాఖాధికారుల వలన బోర్డు పాఠశాలలుగను, లేటరు పాఠశాలలుగాను, జేర్చుకొన ఆయా శాఖాధికారులను యీసభవారు ప్రార్థించుచున్నారు.

23. ఆదిమాంధ్ర అన్ ఎయిడెడు పాఠశాలలలో 20 మంది బాలబాలికలు కలిగియున్న అన్నిపాఠశాలలను నిరభ్యంతరముగా రికగ్నేషన్ చేస్తూ ధనసహాయముచేయ విద్యాశాఖాధికారులను యీ సభవారు ప్రార్థించుచున్నారు.

24. గవర్నమెంటులేబరు ఆదిఆంధ్రఉపాధ్యాయులకు ఏస్కేలు ప్రకారముగ వేతనముల నొసంగుచున్నారో ఆలాగునే మ్యూనిసిపాల్ బోర్డులలో పనిచేయు ఆదిమాంధ్ర ఉపాధ్యాయుల వేతనములు స్కె వలుగ యిప్పించి ప్రోత్సాహముచేయుగలందులకు ఆయా శాఖాధికారులను యీసభవారు కోరిప్రార్థించుచున్నారు.

25. ఆదిమాంధ్రుల వయస్సునుబట్టి యిదివరకుయిచ్చే స్కాలరుషిప్పులు వయస్సుగమనించక ఏయేతరగతికి యేలాగుయిచ్చితిరో ఆలాగుననే ఆదిమాంధ్ర విద్యార్థులకు యిప్పించమని విద్యాశాఖాధికార్లను శ్రీ లేబరుకమీషనర్ దొరవారిని యీసభవారు కోరి ప్రార్థిస్తూయున్నారు.

26. ఆదిమాంధ్ర ఉపాధ్యాయులకు సార్వీసు లేకపోయినప్పటికి ట్రైనింగులోనికి ప్రవేశము కలుగునటుల యేర్పాటులు జరిపించుటకు యీసభవారు విద్యాశాఖాధికార్లను ప్రార్థించుచున్నారు. అంతేకాక నిమ్నజాతులకొరకు, మదరాసులోనుండు పాఠశాలవలె మాఆంధ్ర రాష్ట్రములో గోదావరిజిల్లాలో ఒక ట్రయినింగుపాఠశాల ఏర్పాటు చేయుటకు యీసభవారు కోరుచున్నారు.

27. శ్రీదొరతనమువారే మాఆదిమాంధ్రులయెడ విశేష అనుగ్రహము చూపుచున్నను, సెటిల్‌మెంటు డిపార్టుమెంటు అఫీసర్లు మా విషయములో అనేక అన్యాయములు జరుపుట మిక్కిలి విచారకరము యిందువిషయమై డిపార్టుమెంటువారు కఠిన వుత్తరువులు ప్యాసు చేయ యీసభవారు కోరుచున్నారు.

28. పల్లెటిగ్రామవాసులైన ఆదిమాంధ్రులకు గ్రామమునసబు కరణములవల్ల చాలాకష్టములు కలుగుచున్నవి గనుక అన్నివిషయములలో వీరి అవసరములేకుండా శ్రీదొరతనమువారితోనే ఉత్తరప్రత్యుత్తరములు జరుపు ఏర్పాటులు రివెన్యూశాఖవారు చేయునట్లు యీసభవారు కోరుచున్నారు.

29. ఆదిమాంధ్ర బాలబాలికలు కలిగియున్న స్కూళ్లు లేని గ్రామములలో ఆదిమాంధ్ర పాఠశాలలను బోర్డువారును, లేబరువారును స్థాపించవలయుననియు, ఆయాగ్రామములలో నీటివసతికై నూతులు చెరువులు త్రవ్వించవలయునని శ్రీ బోర్డువార్నిన్ని, లేబరు డిపార్టుమెంటు వారినిన్ని యీసభవారు కోరిప్రార్థిస్తూయున్నారు.

30. పల్లెటిగ్రామాదులలో ఆదిమాంధ్రపేటలు జిరాయితీ భూములలో యిండ్లు కట్టుకొన్నచోట్లు భూమిని గ్రామకంఠముక్రింద మార్పుచేయించడలందులకు, జిల్లాకలెక్టరు వారినిన్ని గవర్నమెంటు వారినిన్ని యీసభవారు కోరిప్రార్థించుచున్నారు.

31. ఆదిమాంధ్రుల అభివృద్ధికొరకు జిల్లాలేబరు ఆఫీసరులకును లేబరు కమీషనరుగారికిని మధ్యసర్వాధికారముతో ఒక డిప్యూటి లేబరు కమీషనరుగా పూర్వము అసిస్టెంటు కమీషనర్‌గా పనిచేసి కీర్తినొందిన మ॥ రా॥ శ్రీ॥ రావుసాహేబు తలారి. వెంకటగోపాల

రావు నాయుడుగారే ఈరాజధానిలో లేబరు డిపార్టుమెంటుకు తగిన వారు గనుక వారినే నియమించుటకు యీసభవారు సర్కారువారిని కోరి ప్రార్థించుచున్నారు.

తాడికోన.
14-2-26

(Sd) కె. వి. స్వామి
ప్రెసిడెంటు.

కార్యదర్శులు:—ప్రథమ అమలాపురముతాలూకా మహాజనసభ.

1 జల్లిమెల్లారి—తాడికోన

2 దేవరపల్లి రెడ్డి—అల్లవరము

3 శెట్టిబత్తుల వెంకటరెడ్డి—కొమరగిరిపట్టణము

4 సాక రెడ్డి—అల్లవరము

మ॥ రా॥ శ్రీ సాక రెడ్డిగారి అధ్యక్షతక్రింద వేరుగా సభచేసి పైఉదహరించిన తీర్మానములలో 7, 11 16, నెంబరుగల తీర్మానములు సభవారందరిచే ఏకగ్రీవముగా తీర్మానించి తాలూకా తీర్మానములలో ముద్రించబడుటకుకూడ తీర్మానించిరి.

(Sd) సాక రెడ్డి
అధ్యక్షులు
ఆదిమాంధ్ర సభ.

శ్రీ కృష్ణాముద్రాక్షరశాల, రాజమండ్రి..